## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.15.11.2018.**

# నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల తయారి ముఠా గుట్టురట్టు

***నిందితుల వద్ద నుండి నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు-8, ల్యాప్‌ట్యాప్-1, ప్రింటర్ & స్కానర్-1 సెల్‌ఫోన్‌లు-7, ఆటోలు-2, కార్లు-6 స్వాధీనం***

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసిన కమీషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వివిధ రకాల నేరగాళ్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మోటారు వాహనాలకు నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను తయారు చేస్తున్న ప్రధాన సూత్రధారి మరియు తెలిసి కూడా నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లతో వివిధ శాఖల వారిని మోసగిస్తున్న 8 మంది నిందితులను **మొత్తం 9 మందిని ది.14.11.18న టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 8 నకిలీ ఇన్సూరెన్స్ సిర్టిఫికెట్లతో పాటు, ల్యాప్‌ట్యాప్, ప్రింటర్ & స్కానర్, 7 సెల్‌ఫోన్‌లు, 2 ఆటోలు మరియు నాలుగు క్వాలిస్, ఒక టాటా ఏసి, ఒక బొలేరో వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.**

వైఎస్ఆర్ కాలనీకి చెందిన సరపల్లి విజయ్‌కుమార్ (43) అనే వ్యక్తి గతంలో ఆటో కన్సెల్టింగ్ గా పని చేసేవాడు. జల్సాలు మరియు చెడు వ్యసనాలకు అలవాటుపడిన నిందితుడు సులభంగా అక్రమ మార్గంలో డబ్బు సంపాదించి విలాసవంతంగా జీవించాలని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో విజయ్‌కుమార్‌కు వాహనాల కన్సెల్టింగ్‌లో అనుభవం ఉండటంతో మోటారు వాహనాలకు తక్కువ ధరకు ఇన్సూరెన్స్ చేయిస్తానని వాహనదారులకు నమ్మబలికి సుమారు 10 వేల నుండి రూ.20 వేల నగదు ఖర్చయ్యే ఒరిజినల్ ఇన్సూరెన్స్‌కు బదులు నిందితుడు ఒకొక్క వాహనదారుడి నుండి రూ.1000/-ల నుండి రూ.3000/-ల వరకు వసూలు చేసి, తన ఇంటి వద్ద ల్యాప్‌ట్యాప్ మరియు ప్రింటర్ & స్కానర్ సహాయంతో నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను గత సంవత్సర కాలం నుండి వివిద ఇన్సూరెన్స్ కంపెనీ పేర్లతో 150కు పైగా నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను తయారు చేయడం జరిగింది. ముందుగా ఒరిజినల్ ఇన్సూరెన్స్ ధృవపత్రాలను స్కాన్ చేసి, అందులోని తేది, వ్యక్తుల పేర్లు, సమయం, చిరునామా, వాహనము నెబర్లు, రుసుము తదితర వివరాలను ఫొటోషాపి ద్వారా మార్పు చేసి హెచ్‌డిఎఫ్‌సి, శ్రీరామ్ ఇన్సూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, ఇఫ్‌కో ఇన్సూరెన్స్, ఓరియంటల్ ఇన్సూరెన్స్, క్యాప్టల్ ఇన్సూరెన్స్ మరియు పలు రకాల ఇన్సూరెన్స్ పేర్లతో నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను సృష్టించి వాటిని ఒరిజినల్ ఇన్సూరెన్స్ పత్రాలుగా నమ్మించి వాహనదారులకు అందివ్వడం జరుగుతుంది. కొంత మంది వాహనదారులు నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు అని తెలిసి కూడా తక్కువ ధరకు పనిపూర్తవుతుందని కొనుగోలు చేస్తున్నారు. వీరు ఆర్.టి.ఏ. శాఖ, పోలీసు శాఖ వారు వాహనాల తనిఖీలు చేసే సమయంలో మరియు వాహనాలకు బ్రేక్ చేసే సమయంలో నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు చూపించి మోసగించడం జరుగుతుంది. ముఖ్యంగా ఏదైనా రోడ్డు ప్రమాదాలు సంభవించిన సందర్భంలో ప్రమాద వాహనానికి గానీ, వ్యక్తులకు గానీ ఈ నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల కారణంగా ఇన్సూరెన్స్ వర్తించదు దీనివలన సామాన్య ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం నుండి వస్తున్న భీమా సదుపాయాలు అగిపోవడం జరుగుతుంది. ప్రజలు ఈ తరహా నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను ఆశ్రయించి మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.

పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకాతిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల తయారీపై విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు నిఘా ఏర్పాటు చేసి టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ రాజీవ్‌కుమార్ గారి పర్యవేక్షణలో చాకచక్యంగా దాడులు నిర్వహించి తొలుత ప్రధాన సూత్రధారిని మరియు పాత్రదారులను అదుపులోకి తీసుకుని, తదుపరి దర్యాప్తు నిమిత్తం వీరిని ఒన్‌టౌన్ పోలీసు వారికి అప్పగించడం జరిగింది.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, "చేరువ" నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్క్‌ఫోర్స్ కార్యాలయం ల్యాండ్‌లైన్.0866 2575235కు గాని సమాచారం అందిస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడమైనది.

-- xx --